

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

వార్త


# వైసిపినీ వీడే ప్రసక్తేలేదు : ప్రసన్నకుమార్‌రెడ్డి



**బుచ్చి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త** పార్టీ మారుతును అని వస్తున్న వార్తలు అవాస్తవం అని కోవూరు మాజీ శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు. జనసేన పార్టీలోకి వెళతానిని చెప్పడంలో ఎంత మాత్రం నిజం లేదని చెప్పారు. కొంతమంది రకరకాల పుకార్లు పుట్టిస్తుంటారని వాటన్నింటిని పట్టించుకోవాల్సిన పనిలేదని అన్నారు. తాను జగన్‌మోహన్‌రెడ్డితోనే ఉంటానని ఆయనతోనే నడుస్తానని చెప్పారు. రాజకీయాలలో గెలుపుఓటములు తాత్కాలికమని అంతమాత్రనా ఉలిక్కి పడాల్సిన అవసరం లేదని చెప్పారు. నేను ఎక్కడ ఎవ్వరితో జనసేన పార్టీలోకి వెళుతున్నానని చెప్పలేదని, కొంతమంది కావాలని ఇటువంటి పుకార్లు పుట్టిస్తుంటారని అవ్వన్ని పట్టించుకోవాల్సిన అవసరంలేదని తాను వైసిపిలోనే ఉంటానని జగన్‌మోహన్‌రెడ్డితోనే నడుస్తానని చెప్పారు.

# ఎస్‌ఈఐఎల్ ఎనర్జీకి ఎనర్జీ రెండు ప్రతిష్టాత్మక అవార్డులు



**ముత్తుకూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త** భారతదేశంలో అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారులో ఒకటైన ఎస్‌ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ రెండు ప్రతిష్టాత్మక అవార్డులను గెలుచుకున్నట్లు ప్రకటించింది. ఆసియన్ హౌస్ కీపర్స్ అసోసియేషన్, క్లీన్ ఇండియా జర్నల్ సంయుక్తంగా లక్నోలో నిర్వహించిన ఇంటర్నేషనల్ హౌస్ కీపర్స్ సమ్మిట్ 2024 సందర్భంగా కంపెనీ బెస్ట్ హైస్ కీపింగ్ ప్రాక్టీసెస్ విభాగంలో మొదటి అవార్డు అందుకుంది. చెన్నైలో జరిగిన ఐఎన్ఎఫ్‌హెచ్‌ఆర్‌ఏ అవార్డ్స్ 2024లో ఎక్సలెన్స్ ఇన్ హెల్తీస్ట్ వర్క్ ప్లేస్ విభాగంలో గోల్డ్ అవార్డు అందుకుంది. సంస్థ తరపున అడ్మినిస్ట్రేషన్ సీనియర్ జనరల్ మేనేజర్ అల్తాఫ్ ఎస్‌షేక్ మొదటి అవార్డును, సీనియర్ మేనేజర్ పొడుగు నాగేశ్వర రావు రెండవ అవార్డును అందుకున్నారు. ఈ అవార్డులను గెలుచుకోవడం అందరికీ ఆరోగ్యకరమైన, సురక్షితమైన కార్యాలయ వాతావరణాన్ని కల్పించడానికి ఎస్‌ఈఐఎల్ యొక్క నిబద్ధత, కృషి, అంకితభావానికి నిదర్శనం. ఈ సందర్భంగా కంపెనీ సిఈవో రాఘవ్ త్రివేది మాట్లాడుతూ తమ సిబ్బందిని అభినందించారు. మెరుగైన హౌస్‌కీపింగ్ పద్ధతులు, ఆరోగ్యకరమైన పని ప్రదేశాల విభాగాల్లో తాము రెండు అవార్డులు అందుకోవడం గౌరవంగా భావిస్తున్నామన్నారు. పని ప్రదేశంలో అందరికీ సురక్షితమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పిస్తున్నందుకు గుర్తింపుగా ఈ అవకార్డులు దక్కాయి. ఈ విషయంలో మా బృందం యొక్క శ్రేష్ఠత, నిబద్ధత, మా కంపెనీ విజయానికి వారి సహకారం పట్ల తాము గర్విస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# ఆత్మకూరు గురుకులంలో విద్యార్థుల వెట్టిచాకిరి



**ఆత్మకూరు, సెప్టెంబర్29ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలోని గురుకుల పాఠశాలలో విద్యార్థుల చేత ప్రిన్సిపాల్ వెట్టిచాకిరి చేయిస్తున్నట్లు ఆరోపణలు బలంగా విన్పిస్తున్నాయి. ఈ విద్యాలయంలో సుమారు 500మంది విద్యార్థులు ఉన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారాన్ని మెనూ ప్రకారం అందించాలి్స ఉండగా ఆదివారం విద్యార్థులనే వంటవారిగా చేసి వారితో చపాతిలను తయారు చేయించడం వింతగొలిపింది. సుమారు 1500చపాతిలను విద్యార్థులతో తయారుచేయిస్తున్నట్లు సమాచారం. చపాతి చేయను రాక కొందరు విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు ఆందోళన కల్గిస్తున్నాయి. ఈ విషయంపై గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కామేశ్వరిని స్థానిక విలేకర్లు ప్రశ్నించగా విద్యాలయంలో ప్రతి ఆదివారం విద్యార్థుల చేత చపాతిలు చేయించే పని ఆనవాయితీగా వస్తుందని ఆ ప్రక్రియనే తాము ప్రస్తుతం కొనసాగిస్తున్నామని చెప్పడం కొసమెరుపు.

# ఏడేళ్లుగా నిరుపయోగం.. వినియోగంలోకి తేరా ?



**కోవూరు,సెప్టెంబరు 29 ప్రభాతవార్త :** పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్ధులు అందించేందుకు 2014-19 సంవత్సరంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ 12 లక్షల వ్యయంతో పాటూరు పంచాయతీ పరిధిలోని చక్కిలాలదిబ్బలో నూతన అంగన్‌వాడీ భవన నిర్మాణానికి పనులు పొందిన కాంట్రాక్టర్ చర్యలు చేపట్టారు. సగం పనులు పూర్తయిన తర్వాత నిధులు కొరత కావడం, ప్రభుత్వం మారడంతో గత ఏడేళ్లుగా ఈ అంగన్‌వాడీ భవనం ఎవరికి ఉపయోగపడలేక నిరుపయోగంగా పడి ఉంది. ప్రస్తుతం దీనికి కొంత మొత్తం నిధులు మంజూరు చేస్తే వినియోగంలోకి వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం ఈ ప్రాంతంలోని అంగన్‌వాడీ చిన్నారులు అద్దె భవనంలో విద్యను అభ్యసిస్తున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు ఈ అసంపూర్తి భవనానికి నిధులు మంజూరు చేసి అంగన్‌వాడీ కేంద్రాన్ని వినియోగంలోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు.

# కంపచెట్లతో కమ్ముకుపోయిన వీధులు



**విడవలూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** మండలం వావిళ్ళ పంచాయితీ ఉప్పలపాడు గత కాలనీలో సిమెంట్ వీధులు కంపచెట్లతో నిండి రాత్రి సమయంలో ప్రజలు బయభ్రాంతులు ఎదుర్కొంటున్నారు. కాలనీలో వీధులతో పాటు కుళాయిలు కూడా టాపు లేక త్రాగునీరు వృదా అయిపోతున్నాయి. నిత్యం పంచాయితీ అధికారులు, పరిపాలకులు వస్తు వెళుతుంటారే తప్ప ప్రజా సమస్యలను పట్టించుకోవడం మర్చిపోయారని కాలనీ వాసులు వాపోయారు. కమ్ముకుపోయిన వీధుల్లో వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. పై అధికారులు స్పందించి దళిత కాలనీలో సమస్యలు పరిష్కరించాలని స్థానికులు వాపోతున్నారు.

# జిల్లా కన్స్యూమర్ కోర్టు న్యాయమూర్తిని కలిసిన సాయిప్రసాద్



**కావలిరూరల్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా కన్స్యూమర్ కోర్టు న్యాయమూర్తి జింకారెడ్డి శేఖర్‌ను జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సభ్యులు మరియు న్యాయవాది ఐ.సాయిప్రసాద్ మార్యదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా సాయప్రసాద్ మాట్లాడారు. నేటి సమాజంలో జరుగుచున్న మోసాలు నాణ్యతలేని సరుకులు అధికధరలు వంటి వాటివల్ల ప్రజలు చైతన్యపరులై వారికి జరిగిన నష్టానికి కన్స్యూమర్ కోర్టును ఆశ్రయించి తమకు జరిగిన అన్యాయానికి పరిహారం పొందవచ్చునని తెలియచేశారు.

# ఓ చెల్లెమ్మా... నామీద నిందలు వేయడం నీకు తగునా...

## నా జీవితం తెరచిఉంచిన పుస్తకం... ఏనాడు ఏ తప్పు చేయలేదు...

## మహిళలందరూ తన తోబుట్టువులు

## మాజీ ఏయంసి ఛైర్మన్ వైసిపి నేత మన్నెమాల



**కావలి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త** ఓ చెల్లెమ్మా నా మీద నిందలు వేయడం నీకు తగునా, నా జీవితం తెరచిఉంచిన పుస్తకం, ఏనాడు ఏ తప్పు చేయలేదు, మహిళలందరూ తన తోబుట్టువులు అని వైసిపి సీనియర్ నేత, మాజీ ఏయంసి ఛైర్మన్ మన్నెమాల సుకుమార్‌రెడ్డి తెలిపారు. కావలి తుమ్మలపెంట రోడ్డులోని మన్నెమాల కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియ సమావేశంలో ఆయన మాట్లాడారు. కావలిలో విజయవాడకు చెందిన కత్తుల వనజ మీడియసమావేశంలో చేసిన ఆరోపణలన్ని నిరాధారమన్నారు. పదిమందికి సహాయం చేయడం తప్ప ఎవరిని ఇబ్బందిపెట్టలేదన్నారు. కావలి ఎమ్మెల్యేగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి అండగా ఉంటూ పనిచేశానన్నారు. ఆ నాడు తనపేరుచెప్పి ఎంతో మంది చేసిన వాటికి తాను అపవాదులు మోయాల్సి వచ్చిందన్నారు. ఎవరో కుట్రపన్ని విజయవాడకు చెందిన కత్తుల వనజ కావలికి పంపి తనమీద లేనిపోని నిందలు మోపడం ఎంతవరకు సమంజసమన్నారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాలనలో ఆమె కావలికి వచ్చిందన్నారు. దేవరకొండ సుధీర్‌కు కోటియాభైలక్షలు ఇచ్చి బంగారంపై మోసపోయినట్లు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి ఆమె చెప్పారన్నారు. ఈ విషయం కావలి డిఎస్పీతో మాట్లాడమని ప్రతాప్‌రెడ్డి చెప్పడంతో భార్య,భర్తలను డిఎస్పీ కార్యాలయానికి తీసుకువెళ్లారన్నారు. డిఎస్పీతో మాట్లాడడం జరిగిందన్నారు. అంతేతప్ప డిఎస్పీ కార్యాలయ ఆవరణంలో ఆమెపట్ల నేను అసభ్యంగా ప్రవర్తించినట్లు నిందలు వేయడం ఎంతో బాధాకరమన్నారు. విలువలతో, విశ్వసనీయతతో రాజకీయాలు చేశానేతప్ప ఏ తప్పూ చేయలేదన్నారు. దొంగ బంగారం పేరుతో దేవరకొండ సుధీర్‌కు కోటియాభైలక్షలు ఇచ్చి ఆమె మోసపోయి తనపై నిందలు వేయడం మంచిది కాదన్నారు. ఈ కత్తుల వనజ పట్ల తాను ఎటువంటి తప్పు చేయలేదని ఏ దేవాలయం దగ్గరైనా ప్రమాణం చేస్తానన్నారు. ఎప్పుడో జరిగిన విషయాన్ని ఇప్పుడు తీసుకువచ్చి తాను తప్పుచేసినట్లుగా నిరాధారమైన నిందలు వేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఆమె భర్త దివ్యాంగుడని ఆయనకు బాగలేకపోతే తనవల్ల చనిపోయాడని నిందవేయడం ఎంతో బాధను కల్గించిందన్నారు. దసరా తర్వాత తన రాజకీయ నిర్ణయాన్ని ప్రకటిస్తానన్నారు. కత్తుల వనజ చేసిన ఆరోపణలకు తనకు ఎటువంటి సంబంధం లేదన్నారు. తన క్యారెక్టర్ అందరికి తెలుసునన్నారు. ఏ తప్పు చేయనని తన జీవితం తెరచిఉంచిన పుస్తకమని మన్నెమాల తెలిపారు. తప్పుడుపనులు చేయడం తనకు అలవాటు లేదన్నారు. తాను వేసిన రియల్‌ఎస్టేట్ వెంచర్లు కూడా అన్ని సక్రమమేనన్నారు. అయితే పనిగట్టుకుని తనను విమర్శించడం తగదన్నారు. ప్రతి మహిళను తోబుట్టువుగానే భావిస్తానన్నారు. ఈ సమావేశంలో మన్నెమాల అనుయాయులు పాల్గొన్నారు.

# నారాయణలో ఘనంగా ప్రపంచ గుండె వ్యాధుల దినోత్సవం

## ముందస్తు పరీక్షలతో గుండె వ్యాధులకు చెక్



నెల్లూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త -వైద్యం ప్రపంచ గుండె వ్యాధుల దినోత్సవం సందర్భంగా చింతరెడ్డిపాలెంలో ఉన్న నారాయణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో కార్డియాలజీ విభాగం ఆధ్వర్యంలో జేసీ భవన్‌లో జేఏసీ సభ్యులకు ఉండే వ్యాధులపై ఆదివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు, డివైస్ స్పెషలిస్టు డాక్టర్ రామ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ముందస్తు పరీక్షలు చేయించుకుంటే గుండె జబ్బులు భారిన పడకుండా జాగ్రత్త పడవచ్చన్నారు. అలాగే గుండె జబ్బులతో పాటు గుండె లయ యొక్క అసమానతలను సరిచేయడంలో ఆధునిక చికిత్సా విధానం ఎలక్ట్రోఫిజియాలజి నందు ప్రత్యేక నైపుణ్యత అందుకు అవసరమైన సౌకర్యాలు, సిబ్బందితో కూడిన ప్రత్యేక విభాగం మన ప్రాంతంలో ఒక నారాయణ హాస్పిటల్లో మాత్రమే అందుబాటులో ఉందన్నారు. పదేపదే గుండె దడ, తలతిరగడం, గుండెకు స్టంట్ వేయించుకున్న తరువాత గుండె పనితీరు తక్కువగా ఉన్న వారు నారాయణ కార్డియాలజీ విభాగంలోని ఎలక్ట్రోఫిజియోలజి సేవలను పొందవచ్చని ఆయన తెలిపాడు. అనంతరం ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ తిలక్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ గుండె వ్యాధులను ఎలా గుర్తించాలి, ఆహారపు అలవాట్లు గురించి, వ్యాయామం మరియు తీవ్రమైన ఒత్తిడి కారణంగా గుండె వ్యాధులు అనే అంశం పై మాట్లాడుతూ ప్రస్తుతం జీవన శైలి మార్చే అధిక శాతం గుండె వ్యాధి ప్రబలడానికి ప్రధాన కారణమని అన్నారు. జీవన శైలి మార్పులతో సరైన ఆహారపు అలవాట్లు 7 గంటలకు తగ్గకుండా నిద్ర, ప్రతి రోజు నడక, వ్యాయామం లేక యోగా వంటివి చేయడం ద్వారా గెండె వ్యాధులను చాలా వరకు అరికట్టవచ్చన్నారు. గతంలో 45 ఏళ్ళు పైబడిన వారు మాత్రమే గుండె వ్యాధిగ్రస్తులు అవుతుండగా ప్రస్తుతం అది 20-25 సంవత్సరాల వయస్సు వారికి కూడా గుండె వ్యాధులు వస్తున్నట్లు తెలిపారు. కాబట్టి వయస్సుతో సంబంధం లేకుండా ప్రివెంటివ్ హెల్త్ చెక్ చేసుకోవడం ద్వారా గుండె పనితీరు తో పాటు ఇతర వ్యాధుల గురించి తెలుసుకునేందుకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సంవత్సరానికి ఒక సారి మాస్టర్ హెల్త్ చెకప్ చేయించుకోవడం మంచిదని, ధూమపానం, మద్యపానం అలవాట్లకు దూరంగా ఉంటూ మనవంతు బాధ్యత నిర్వర్తించాలన్నారు. అలాగే ఖరీదైన పన్నెండు వేలు ఖరీదు చేసే మాస్టర్ హెల్త్ చెకప్ రూపంలో అందిస్తున్నారని, ఈ చెకప్‌ను జేఏసీ సభ్యులందరికి చేయించేలా ప్రణాళిక రూపొందిస్తామన్నారు. జేఏసీ అసోసియేషన్ సభ్యులకే కాకుండా వారి కుటుంబాలకు అలాగే మిగతా అసోసియేషన్‌కు రాయితీతో కూడిన ఒక ప్రత్యేక హెల్త్ కార్డును అందించాలని ఈ సభాముఖంగా నారాయణ హాస్పిటల్ యాజమాన్యాన్ని కోరుకుంటున్నట్లు తెలిపారు. తమ విలువైన సమయాన్ని కేటాయించి జేఏసీ సభ్యులకు ఉన్న అపోహాలను, సందేహాలను నివృత్తి చేసినందుకు గుండె వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ రీజనల్ ఛైర్మన్ చలువాది శరణ్‌కుమార్, నారాయణ హాస్పిటల్ డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ్ కాంత్, ఏజీఎం శేఖర్‌రెడ్డి, జేఏసీ నేషనల్ డైరక్టర్ కే.సత్యనారాయణ, జేఏసీ జోన్ ట్రెజరర్ పీవీ సత్యనారాయణ, జేఏసీ జోన్ డైరక్టర్ సీహెచ్ మధుబాబు, జేఏసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జీవన శైలిలోని మార్పులతో గుండె వ్యాధులు

## ఘనంగా అపోలో ఆధ్వర్యంలో ప్రపంచ గుండె దినోత్సవం



**నెల్లూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త-వైద్యం** రోజురోజుకి మారుతున్న జీవన విధానంలోనే మార్పులతో ఆహారపు అలవాట్లతో గుండె వ్యాధులు సంభవిస్తున్నాయని జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ తెలిపారు. ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా ఆదివారం నగరంలోని కేవీఆర్ పెట్రోల్ బంకు సమీపం నుండి పోలీసు మైదానం వరకు అపోలో హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పెద్ద ఎత్తున నిర్వహించిన వాక్ థాన్‌ను ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో హాస్పిటల్ డైరక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరాం సతీష్, సీనియర్ కార్డియాలజిస్టు డాక్టర్ చిర్రా భక్తవత్సలరెడ్డి, సీటీవీఎస్ సర్జన్ డాక్టర్ విఙ్ఞ చరణ్, కార్డియాలజిస్టులు డాక్టర్ షర్మిల, డాక్టర్ నాగభూషణం, ఇతర వైద్య సిబ్బంది గుండె వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వాక్ థాన్‌ను నిర్వహించారు. కేవీఆర్ పెట్రోల్ బంకు వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, అదనపు ఎస్పీ సౌజన్య ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఎస్పీ కృష్ణకాంత్ జెండా ఊపి వాక్‌థాన్ ను ప్రారంభించారు. పోలీసు కవాతు మైదానం వరకు వాక్‌థాన్ సాగింది. అనంతరం పోలీసు కవాతు మైదానంలో ఎస్పీ కృష్ణకాంత్ కలిసి అపోలో వైద్యులు వెయ్యి హీలియం బెలూన్లు గాల్లోకి వదిలారు. అనంతరం ఎస్పీ కృష్ణకాంత్ మాట్లాడుతూ 24 గంటలు విధుల్లో ఉండే పోలీసులు వ్యక్తిగత ఆరోగ్యం పై కూడా శ్రద్ధ వహించాలన్నారు. ప్రధానంగా పోలీసులు పని ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని, ఒత్తిడి వల్ల గుండె సంబంధిత రోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు. పోలీసులందరూ ఏడాది ఒక సారి ఫుల్ బాడీ చెకప్ చేయించుకోవాలని, ఆ విషయంలో నెల్లూరు అపోలో హాస్పిటల్ సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. వైద్య సేవల పరంగా అపోలో హాస్పిటల్ పోలీసులకు భరోసాగా నిలవడం సంతోషించదగ్గ విషయమని ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు. అపోలో హాస్పిటల్ డైరక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరాం సతీష్, సీనియర్ కార్డియాలజిస్టు డాక్టర్ చిర్రా భక్తవత్సలరెడ్డి మాట్లాడుతూ పోలీసులు మానసిక ఒత్తిడికి దూరంగా ఉంటూ నిత్యం తేలికపాటి వ్యాయామాలు చేస్తేగుండె సంబంధ సమస్యలకు దూరంగా ఉండవచ్చని సూచించారు. మానవ దేహంలో గుండె ఎంతో ముఖ్యమైందని, అటువంటి గుండెను ఎల్లవేళలా సంరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం పోలీసులకు ఉచితంగా గుండె సంబంధ సమస్యలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పెద్ద ఎత్తు పాల్గొని అపోలో అందించిన ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు.

# మోటార్ సైకిళ్ల దొంగతనం కేసులో ముద్దాయిల అరెస్టు



కోవూరు, సెప్టెంబరు 29 ప్రభాతవార్త : ఇంటి ముందు పార్క్ చేసిన బైకులను దొంగతనం చేయాలనే లక్ష్యంగా పెట్టుకుని ఓ ముగ్గురు వ్యక్తులు ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిధిలో సుమారు 15 మోటార్ సైకిళ్లను చోరీ చేసి వాటిని కుదువ పెట్టడం , విక్రయాలు చేయడం వంటి కార్యక్రమాలు చేస్తున్న ముఠాను ఎట్టకేలకు ఆదివారం కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం సమీపంలో ఉన్న ఎంప్లాయిస్ కాలనీలో నిందితులు ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి సుమారు రూ. 12 లక్షలు విలువ చేసే 15 మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని రూరల్ డీఎస్పీ జి. శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు సర్కిల్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోవూరు మండలం చిన్నపడుగుపాడు పంచాయతీ పరిధిలోని బండారుమాన్యంలో నివాసం ఉండే కె. రవి, సత్యవతి నగర్‌లో కాపురం ఉండే సయ్యద్ రఫీ అనే వారు తమ ఇంటి ముందు పార్క్ చేసిన వాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేశారని కోవూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఆదేశాల మేరకు .. తన సూచనలతో కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై రంగనాథ్ గౌడ్ క్రైమ్ పార్టీ, సీసీఎస్ సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందంగా ఏర్పడి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కోవూరులోని శాంతినగర్‌కు సంబంధించిన గంధంశెట్టి రవీంద్ర, పెళ్లకూరు కాలనీకి చెందిన షేక్ కరిముల్లా, కె. నాగరాజులు జల్సాలకు అలవాటు పడి ఇంటి బయట పార్క్ చేసి ఉన్న మోటార్ సైకిళ్లను చోరీ చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. వీరు ముగ్గురు మోటార్ సైకిళ్ల దొంగతనం చేసి వాటి నెంబర్లను, ఆనవాలను తారుమారు చేసి కుదువ పెట్టడం, విక్రయాలు చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు. ఈ మేరకు ఆదివారం పోతిరెడ్డిపాలెం సమీపంలో ఉన్న పాడుబడిన ఎంప్లాయిస్ కాలనీ ప్రాంతంలో నిందితులు ముగ్గురు పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించారు. ఈ మేరకు వారిని అదుపులోకి తీసుకుని వారు ఇచ్చిన సమాచారం మేరకు నెల్లూరు జిల్లా, తిరుపతి జిల్లాలకు సంబంధించిన పలు పోలీస్ స్టేషన్‌ల పరిధిలో దొంగతనం చేసిన మొత్తం 15 మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐ సుధాకర్‌రెడ్డి, ఎస్సై రంగనాథ్ గౌడ్, తదితరులు ఉన్నారు.

# దిక్సూచి -2024 ను ఆవిష్కరించిన ఎపిసి ఉషారాణి



**నెల్లూరు,సెప్టెంబరు29 ప్రభాతవార్త-విద్య** 10వ తరగతి విద్యార్థులు ఉత్తమ మార్కులు సాదించే విదంగా అనుభవం కలిగిన అధ్యాపకులచే తయారు చేసిన దిక్సూచి-2024 ను ఏపిసి జిల్లా అధాకారిణి ఉషారాణి ఆవిష్కరించారు. ఆదివారం నగరంలోని స్దానిక కేవిఆర్ సెంటర్‌లోని ఐఎంఎ మెడికల్ హాల్‌లో నిర్వహించిన భౌతికశాస్త్రఉపాధ్యాయుల సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతు బౌతికశాస్త్ర ఉపాద్యాయుల సమావేశం నగరంలో నిర్వహించటం సంతోషంగా ఉందన్నారు. విద్యార్దులకు సులభతరంగా మంచి మార్కులు సాధించేందు రచించిన దిక్సూచి-2024ను అందరూ సద్వినియోగం చేసుకోవానలి పిలుపునిచ్చారు. అనంతరం ఏపిపిఎస్‌టిఎఫ్ ఊతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా వి.కళ్యాణ్ కుమార్, షేక్.జల్‌ఫికర్ అలీ, అధ్యక్షులు సిహెచ్.ఫణికుమార్, కార్యదర్శిగా ఎస్.సురేఖ, కోశాధికారిగా ప్రబాకర్‌లు ఎంపికైయ్యారు. స్టేట్ బాడీ సభ్యులుగా శ్రీరాములు, మస్తానయ్య, కెవిఎస్ మూర్తిలు ఎంపికైయ్యారు. అనంతరం ముఖ్య అతిధులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు తదితరులు

## అక్రమ బాణాసంచా నిల్వల పట్టివేత



**నెల్లూరు క్రైం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త** : స్థానిక ఉస్మాన్ సాహెబ్ పేటలో ఒక ఇంటిలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ చేసిన బాణాసంచాను నవాబుపేట సిఐ అన్వర్ భాష తన సిబ్బందితో కలిసి ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. స్థానికంగా నివాసముంటున్న చీదెళ్ళరాజ తన ఇంటిలో ఎలాంటి లైసెన్స్, ఇతర అనుమతులు గానీ లేకుండా సరైన జాగ్రత్తలు తీసుకోకుండా ప్రమాదకరమైన టపాకాయలు అక్రమంగా నిల్వ ఉంచారు. సమాచారం అందుకున్న నవాబ్ పేట సిఐ అన్వర్ భాష ఇంటిని తనిఖీ చేసి అక్రమంగా నిల్వ ఉంచిన టపాకాయలను స్వాధీన పరుచుకొని అతని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## బుచ్చిలో జిల్లా మహిళా సదస్సు




**బుచ్చి సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం లోని పద్మావతి కళ్యాణ మండపంలో యూటిఎఫ్ జిల్లా శాఖ ఆద్వర్యంలో బుచ్చి ప్రాంతీయ మండలాల జిల్లా మహిళా సదస్సు నిర్వహించడమైనది. ఈ సమావేశంలో ప్రధాన వక్తలు ఐద్వా రాష్ట్ర కార్యదర్శి వి.రమాదేవి మాట్లాడుతు మహిళలు మరింత చైతన్యంతో ముందుకు వెళ్లాలని, ఉద్యమాలలో చురుకుగా పాల్గోనాలని మూడ నమ్మకాలను ఎదుర్కోవడంలో కృషి చేయాలని అన్నారు. ఈరోజు ఉద్యోగాలలో 33 శాతం సాదించుకోవడం మొత్తంగా చూస్తే 50 శాతం మహిళా ఉద్యోగాల్లో ఉన్నారని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి బి సుభాషిణి మాట్లాడుతు ఎప్పుడు మహిళలు సమాజంలో ముందుకు వెళ్తారో సమాజం అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. రాష్ట్ర కార్యదర్శి ఎన్.నవ కోటేశ్వరరావు మాట్లాడుతు సమాజంలో స్త్రీపాత్ర అనాదిగా స్త్రీలు ఎదుర్కుంటున్నటువంటి సమస్యలను ప్రస్తావించారు. అలాగే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీదేవి మాట్లాడుతు సమాజంలో స్త్రీపాత్ర అనాదిగా స్త్రీలు ఎదుర్కుంటునటువంటి సమస్యలను ప్రస్తావించారు. అలాగే రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శ్రీదేవి మాట్లాడుతు సంఘ నిర్మాణంలో మహిళల పాత్ర ప్రధానమైనదని ఉపాధ్యాయ ఉద్యమాలలో మహిళా ఉపాధ్యాయులు చురుకుగా పాల్గోనాలని తెలియజేశారు. రాష్ట్ర కౌన్సిలర్ వి రమాదేవి మాట్లాడుతు సంఘం సాధించి పెట్టిన సౌకర్యాలను కొనసాగించుకోవాలంటే సంఘంలో మహిళల పాత్ర చాలా ప్రధానమైనదని ఈరోజు రాష్ట్ర సంఘంలో 20 శాతం పైగా మహిళలు వివిధ పదవులలో ఉన్నారని రాబోయే రోజుల్లో విద్యారంగ సమస్యల పరిష్కారానికి విద్యారంగ అభివృద్ధికి ఉపాధ్యాయులు పాలుపడాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో అమ్మవారితోపు పాఠశాల నాడునేడు పనుల్లో కరెంటు షాక్ తగలి మృతి చెందిన కూలీ భార్యకు యుటిఎఫ్ బుచ్చి మండలశాఖ తరపున 72 వేల రూపాయాలు పిక్స్‌డిపాజిట్ రూపంలో అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా అద్యక్ష,ప్రధాన కార్యదర్శులు వివి శేషులు, జివి చలపతిశర్మ, జిల్లా కార్యదర్శులు నాగిరెడ్డి, కె.వి శ్రావణ్‌కుమార్, ఎన్ సురేంద్రబాబు, ఈ.బాలరాగయ్య, పి.సుభాషిణి, ఎప్‌డబ్లూఎస్ డైరక్టర్ టి.గోపాలకృష్ణమూర్తి బుచ్చి దగదర్తి, సంగం మండలాల అద్యక్ష ప్రధాన కార్యద ర్శులు షేక్.అహ్మద్ బాషా, ఎస్ హజరత్‌బాబు, జి.వేణు, వి.గోపి, ఐ.ప్రసాద్, కె.వేణు మహిళా కన్వీనర్లు జి.వాణి, టి.కల్పన, కె.ఉమాదేవి, జిల్లా నలుమూల నుండి 250కి పైగా మహిళలు ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## అబ్దుల్ అజీజ్‌కు కాకర్ల అభినందనలు



**వింజమూరు, సెప్టెంబర్29ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ వక్ఫ్‌బోర్డ్ చైర్మెన్‌గా ఎంపికైన అబ్దుల్ అజీజ్‌ను ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఆదివారం హర్నాదపురంలోని అబ్దుల్ అజీజ్ నివాసంలో కాకర్ల సురేష్ కలిసి అభినందనలు తెలిపారు. గతంలో పార్టీ అధికారంలో లేని సమయంలో జిల్లా పార్టీ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టి ఎంతో కష్టపడి పార్టీని విజయపథంవైపు నడిపించారన్నారు. ప్రస్తుతం రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ చైర్మెన్ ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. ఈపదవితో ముస్లిం మైనార్టీల అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

## కరేడు రామకృష్ణాపురం సీపీఎం శాఖా నూతన కార్యదర్శులు కత్తి సుజాత, చెవూరి లోకేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నిక



**ఉలవపాడు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** ఉలవపాడు మండలం కరేడు పంచాయతీ పరిధిలోని రామకృష్ణాపురంలో సీపీఎం శాఖ మహాసభ జరిగిది. ఈ సభకు కత్తి సుజాత అధ్యక్షత వహించింది. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి జీవీబీ కుమార్, మండల కమిటీ సభ్యులు పొన్నం రామలక్ష్మమ్మ పాల్గొన్నారు. సీపీఎం నాయకులు మాట్లాడుతూ గిరిజనులు భూమి, నివాస ప్రాంత సమస్యలైన డ్రైనేజీ, సైడు కాలువలు, కరెంటు స్తంభాలు సక్రమంగా లేకపోవడం, లైన్లు సక్రమంగా లేకపోవడం వంటి సమస్యలతో అనేక ఇబ్బందులు పడుతున్నారని మండల కార్యదర్శి జీవీబీ కుమార్ పేర్కొన్నారు. తక్షణమే పంచాయతీ రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకొని పరిష్కరించాలని కోరారు. కొత్తగా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల నిర్లక్ష్యం చేయబడుతున్నాయని పేర్కొన్నారు. వీటి పరిష్కారానికి ప్రజాప్రతినిధులు అధికారులు దృష్టి సారించాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారంలో అధికారులు జాప్యం చేస్తే రాబోయే కాలంలో సీపీఎం ఆధ్వర్యంలో గిరిజనులను సమీకరించి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. మండల సీపీఎం నాయకురాలు పొన్నం రామలక్ష్మమ్మ మాట్లాడుతూ సీపీఎం ఆధ్వర్యంలో కరేడు రామకృష్ణాపురంలో అనేక సమస్యలు పోరాటం చేసి పరిష్కారం చేసుకున్నామని గుర్తు చేశారు. సీపీఎం కృషి వలనే గిరిజనులు మెరుగైన జీవన విధానాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. రాబోయే కాలంలో మెరుగైన జీవన విధానం కోసం, సమస్యల పరిష్కారం కోసం సీపీఎం అండగా ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఎం సభ్యులు కత్తి జ్ఞానయ్య, కత్తి శివయ్య, నంబూరి నాగమ్మ, ఈసం సురేంద్ర, చెవూరి లోకేశ్వరరావు, మానికల భాస్కరరావు, కత్తి జాలమ్మ, కత్తి వెంకాయమ్మ, కత్తి, చెంచమ్మతో పాటు కేవీపీఎస్ గంజి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. కార్యదర్శి రిపోర్ట్‌ను కత్తి సుజాత ప్రవేశ పెట్టగా సభ్యులు అందరూ చర్చించారు. చివరగా రాబోయే మూడు సంవత్సరాలకు గాను నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. కరేడు రామకృష్ణాపురం నూతన శాఖ కార్యదర్శులుగా కత్తి సుజాత, చేవూరి లోకేశ్వరరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## బ్లెస్సీ హోమ్ విద్యార్థులకు స్టేషనరి, నిత్యావసర వస్తువులు వితరణ



**కావలి రూరల్, సెప్టెంబర్29 ప్రభాతవార్త :** కావలి కచ్చేరిమిట్టలోని మీకోసం స్వచ్ఛంద సేవాసంస్థ నిర్వహణలో ఉన్న బ్లెస్సీ హోమ్‌లో ఉన్న విద్యార్థు లకు మున్సిపాలిటిలో పనిచేస్తున్న శ్రీకాంత్ కుమా రుడు నాల్గవ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం స్టేషనరి, బెడ్‌షీట్లు, నిత్యావసర వస్తువులు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ నిర్వా హకులు రాయపాటి దిలీప్ మాట్లాడారు. పుట ్టినరోజు జరుపుకుంటున్న అద్వైత్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరున్నో జరుపుకోవాలని ఆ భగవంతుడు మంచి జ్ఞానాన్ని ప్రసాదించి ఉన్నత చదువులు చదువుకుని అనేక రంగాల్లో రాణించి ఉన్నత శిఖరా లు అధిరోహించాలని ఆశీర్వదించడం జరిగింది. శ్రీకాంత్ సమాజంపట్ల సహృదయం కలిగి అనేక సేవాకార్యక్రమాలు చేసి అనేక మందికి స్ఫూరిగా నిలవాలని కోరారు. శ్రీకాంత్ మాట్లాడారు. హోమ్‌లోని పిల్లలు శ్రద్ధగా చదువుకోవాలని మంచి ఆశయంతో ముందుకు వెళ్లి మంచి పౌరులుగా తయారుకావాలని కోరారు. సంస్థలో చదువుతున్న విద్యార్థులకు తనవంతు సహాయసహకారాలు ఎళ్లవేళలా ఉంటాయని తెలియచేశారు. సంస్థ సభ్యు లు రవికుమార్, డేనియల్ బాబ్జి మాట్లాడారు. శ్రీకా ంత్ కుమారుడు అద్వైత్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తూ మీకోసం సంస్థకు సహాయ సహకా రాలు అందించిన శ్రీకాంత్ మరియు వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ వంశిక్రిష్ణ, పల్లవి, శ్రీవల్లి, విద్యార్థులు పాల్గొన్నారు.

# తిరుమల లడ్డును అపవిత్రం చేసిన జగన్‌రెడ్డిని స్వామి క్షమించడు
## టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాలేపాటి సుబ్బానాయుడు



**కావలి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :** ప్రపంచ వ్యాప్తంగా మహాప్రసాదంగా భావించే తిరుమల లడ్డును అపవిత్రం చేసిన మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిని ఏడుకొండలస్వామి క్షమించడని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కావలి నియోజకవర్గ టిడిపి మాజీ ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. కావలిలోని మాలేపాటి కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చేసిన తప్పు ఒప్పుకోకుండా టిడిపి పైన నిందలు వేయడం జగన్‌రెడ్డికి, వైసిపి నేతలకు తగదన్నారు. వైసిపి పాలనలో లడ్డు నాణ్యత లోపించిందని అందరూ భావించారన్నారు. ఆయితే, కల్తీ నెయ్యిని వాడి లడ్డును అపవిత్రం చేశారన్నారు. వైసిపి పాలనలో అన్ని దోచుకుతిన్నారన్నారు. అక్రమ లేఅవుట్లు, యిసుక, గ్రావెల్ దోపిడి చేశారన్నారు. సహజసంపదను దోచుకుతిన్నారన్నారు. తెలుగుదేశం పార్టి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పాలన రామరాజ్యమన్నారు. వందరోజుల పాలనలో ఎంతో అభివృద్ధి చేసి చూపించారన్నారు. పెన్షన్ ఒకటవతేదే 4వేలు ఇవ్వడం జరిగిందన్నారు. వైసిపి నేతలు ఆ పార్టీలోనే ఉంటూ పోరాడారే తప్ప ఆ నాడు దోచుకుని నేడు బిజెపి, జనసేన, టిడిపి పార్టీలవైపు పరుగులు తీయడం సిగ్గుండాలన్నారు. తాను తెలుగుదేశంపార్టి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉంటూ వైసిపి పాలనపై పోరాటం చేయడం జరిగిందన్నారు. తన మీద ఎన్నో కేసులు బనాయించారన్నారు. అయినా తాను భయపడలేదన్నారు. కావలిలో తెలుగుదేశం పార్టి ఒకటేనన్నారు. గ్రూపులు లేవన్నారు. అన్నా క్యాంటినల్‌ల ద్వారా పేదల కడుపునింపుతున్న ఘనత నారా చంద్రబాబునాయుడుదేనన్నారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి త్వరితగతిన అభివృద్ధికి నడుంబిగించారన్నారు. తుమ్మలపెంట రోడ్డు, అల్లూరు రోడ్లు త్వరితగతిన పనులు జరుగుతున్నాయన్నారు. మాలేపాటి అంటే తెలుగుదేశం పార్టి అని, తెలుగుదేశం పార్టి అంటే మాలేపాటి అన్నారు. వైసిపి నాయకులకు సిగ్గు, శరం ఉంటే ఎన్‌డిఎ కూటమి పార్టీలవైపు వెంపర్లాడవద్దని హెచ్చరించారు. కావలి తెలుగుదేశంపార్టి ఒకే కుటుంబమన్నారు. అంతే తప్ప ఇక్కడ ఎటువంటి విబేధాలు లేవన్నారు. ఈ సమావేశంలో టిడిపి జిల్లా ఉపాద్యక్షుడు మన్నవ రవిచంద్ర పాల్గొన్నారు.

# యనమదల సర్పంచ్.... వాటర్‌ప్లాంట్ సొమ్ము స్వాహా



చేజర్ల సెప్టెంబర్ 29 ప్రభాతవార్త ప్రభుత్వ పథకాన్ని దుర్వినియోగం చేస్తు సాక్షాత్తు ఓ గ్రామ సర్పంచ్ ఆరేళ్ళుగా వాటర్ ప్లాంట్ తన సొంతది అన్నట్లు ఇష్టారాజ్యంగా వినియోగించి ప్రజల నుండి వసూలు అయిన లక్షలాది రూపాయాలు సొమ్మును స్వాహా చేశారంటు ఆగ్రామ సర్పంచ్‌పై పలువురు గ్రామస్తులు జిల్లా అధికారులకు ఇటీవల ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఇందుకు సంబందించిన వివరాలు ఇలా వున్నాయి. చేజర్ల మండలం యనమదల గ్రామ పంచాయితీ పరిధిలో 2016 సంవత్సరంలో అప్పటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ ఆర్వో ప్లాంట్‌కు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ప్రభుత్వ నిధులతో రక్షిత త్రాగునీటిపధకాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. వాటర్ ప్లాంట్‌కి సంబందించి 2016 సంవత్సరం నుండి 2022 సంవత్సరం వరకు పంచాయితీలోకి విలీనం చేయకుండా సొంతంగా వాడుకొని వచ్చిన సొమ్మును స్వాహా చేయడం జరిగింది. అందుకు సంబందించి ఆరేళ్ళకు ఎలాంటి రికార్డులోకి ఎక్కని వైనం. సదరు వాటర్‌ప్లాంట్ కు గ్రామ సర్పంచ్ పేరున 08,08,2016 సంవత్సరమున విద్యుత్ మీటర్ సర్వస్ నెంబర్ 3411549000336 ద్వారా విద్యుత్ వినియోగించుకోవడం జరిగింది. 2016 సంవత్సరం నుండి 2022 సంవత్సరం వరకు ప్రతి రోజు వందలాది వాటర్ క్యాన్లు విక్రయించగా వచ్చిన నగదును యనమదుల గ్రామానికి చెందిన వైసిపి నాయకులు నోటి సుందరయ్య ట్రెజరీలో ఏ రోజు కూడా ఒక్క రూపాయి కూడా జమ చేయకుండా దిగమింగడం జరిగిందని ఆరోపిస్తున్నారు. కాగా సుమారు ఆరు సంవత్సరాల కు గాను 15 లక్షల రూపాయాలు సొమ్మును స్వాహా చేసినట్లు గ్రామస్తులు తెలియజేశారు. 2022 సంవత్సరం నుండి పంచాయితీలో వాటర్ ప్లాంట్‌ను విలీనం చేసిన గ్రామ సర్పంచ్ నోటి సుందరయ్య నిర్వహణ చేయడం జరుగుతుందని తెలుపుతున్నారు. గ్రామస్తులు త్రాగునీటి కోసం నగదును ముందే చెల్లించడం జరిగిందని అన్నారు. అయితే ప్రతి నెల వచ్చే విద్యుత్ బిల్లులు సక్రమంగా చెల్లించకుండా పంచాయితీ అధికారులు జాప్యం చేయడం జరుగుతుంది. ఈ విద్యుత్ బిల్లును నెలనెల చెల్లించకుండా రెండేళ్ళకు ,మూడేళ్ళకు చెల్లించడం వలన బిల్లులకు ఆపరాధ రుసుం చెల్లించడంలో ప్రజాధనం వృదా అవుతుంది. గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో 200 పైగా కుటుంబాలు నివసిస్తు ఉంటారు. ఈ కుటుంబాలన్ని త్రాగునీటి కోసం వాటర్ ప్లాంట్ మీద ఆదారపడి ఉన్నాయి. అలాగే ప్రతి నిత్యం సరాసరి సుమారు 150పైగా వాటర్ క్యాన్లు వినియోగం ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. వాటర్ ప్లాంట్‌కు వచ్చే నగదు ఏమౌతుందో దేవుడికి యరకు. ఎక్కడి లెక్కలో చూపని వైనం. ఇందుకు సంబందించి త్రాగునీటి కోసం గ్రామస్తులు ముందుగానే నగదును చెల్లించడం జరుగుతుంది. 2106 సంవత్సరం నుండి 2024 సంవత్సరం వరకు విద్యుత్ బిల్లులు మొత్తం 3,28,577 గా ఉంది. విద్యుత్ బిల్లులు చెల్లింపులో కూడా పలు అక్రమాలు చోటు చేసుకున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇందుకు సంబందించి నెలనెల వాటర్ ప్లాంట్ విద్యుత్ బిల్లులు సరాసరి 3000 నుండి 5000 దాకా ఉంటుంటే అందుకు సంబందించిన ఆదాయం మాత్రం పది రూపాయాల లోపుల ఉండడం గమనార్షం. అలాగే 2016 వ సంవత్సరం నుండి 2022 సంవత్సరం వరకు జరిగిన వాటర్‌ప్లాంట్‌కు సంబందించిన ఆర్ధిక లావాదేవీలు అన్నింటిని జిల్లా అధికారులు సమగ్రంగా పారదర్శకంగా విచారించి సొమ్ము స్వాహా చేసిన వారిపై రికవరీ చేసి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని యనమదల గ్రామస్తులు కోరుతున్నారు. ఈవిషయమై యనమదల గ్రామకార్యదర్శిని వివరణ కోరగా 2016 సంవతర్స నుండి 2022 సంవత్సరం వరకు వాటర్ ప్లాంట్ పంచాయతీలో విలీనం కాలేదని 2022 సంవత్సరం నుండి వాటర్ ప్లాంట్ కు సంబందించిన ఆర్ధిక లావాదేవిలు ఆడిట్‌లో రాలేదని తెలిపారు.

# జొన్నవాడ కామాక్షితాయి సన్నిధిలో నవగ్రహా శాంతిహోమం



**బుచ్చి సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్ననవాడలో టిట్కో చైర్మన్ వేముల పాటి అజయ్‌కుమార్ ఆద్వర్యంలో నూనె మల్లికార్జునయాదవ్, జనసేన నాయకులు గునుకుల కిషోర్ నవగ్రహాశాంతి హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా గునుకుల కిషోర్ మాట్లాడుతు నీవు ఏ మతస్తుడైనా పర్వలేదు తిరుమల దేవుడి మీద నమ్మకాన్ని కలిగి ఉండాలని డిక్లరేషన్ ఇచ్చి నడిచిపొమ్మంటే జగన్‌మోహన్‌రెడ్డికి డిక్లరేషన్ నచ్చలేదో.... తిరుపతికి వెళ్లడం నచ్చలేదు అని విమర్శలు చేశారు. ప్రపంచ వ్యాప్తంగా సనాతన ధర్మాన్ని కాపాడండి పవన్ కళ్యాణ్ గారు చేస్తున్న దీక్షకు అందరు మద్దతు పలుకుతున్నారని ఆయన తెలిపారు. ప్రసన్నకుమార్‌రెడ్డి చాలా రోజుల తరువాత కోవూరు నియోజకవర్గంలో కనబడ్డారని ఎద్దేవ చేశారు. కోవూరు నియోజకర్గం ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పాలనలో ప్రశాంతంగా ఉందని అన్నారు. తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదంలో జరిగిన అపవిత్రం తాలూకా కీడు ప్రజలకు అంటకుండా పవన్‌కళ్యాణ్ 11 రోజులు చేస్తున్న దీక్షకు మద్దతుగా ఈ నవగ్రహా హోమం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో జనసైనికులు పాల్గోన్నారు.

# మారిన జీవనశైలితో హృద్రోగాలు

## ఎస్పి కృష్ణకాంత్
## నెల్లూరులో హృద్రోగాల పై అవగాహన ర్యాలీ




**నెల్లూరు క్రైం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త** మారిన జీవన శైలి, ఆహారపు అలవాట్లు వలన గుండె సంబంధిత సమస్యలు ఎక్కువవుతున్నాయని జిల్లా ఎస్పి జి. కృష్ణకాంత్ పేర్కొన్నారు. జిల్లా పోలీస్ శాఖ, అపోలో హాస్పిటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ఆదివారం కేవీఆర్ కూడలి నుండి ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ వరకు అవగాహన ర్యాలీ జరిగింది. ర్యాలీ అనంతరం మెడికల్ క్యాంప్‌ను ప్రారంభించిన అనంతరం ఎస్పి మాట్లాడుతూ నిత్యం ప్రజల సేవకే అంకితమైన పోలీస్ సిబ్బంది ఆరోగ్య సంరక్షణలో భాగంగా ఈ మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మన హృదయ శ్రేయస్సే మనకు దీర్ఘయుష అని, ప్రతీ ఒక్కరూ ఎక్కువ కాలం జీవించాలంటే గుండె పదిలంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది మృతికి దారితీసే ముఖ్యమైన కారణాల్లో హృదయ సంబంధిత వ్యాధులు ప్రధానమైనవని, ఇటీవల కాలంలో చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరికి గుండెపోటు రావడం జరుగుతుందని పేర్కొన్నారు. గుండె ఆరోగ్యకరమైన స్థితిలో ఉంచడానికి క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, ఒత్తిడికి దూరంగా ఉండాలని, సకాలంలో వైద్య పరీక్షలు చేయించి, ఆరోగ్యపరమైన సమస్యలను ముందస్తుగా గుర్తించి తగిన చికిత్స తీసుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. హృదయ సంబంధిత వ్యాధుల నివారణకు, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పెద్ద ఎత్తున పాల్గొని అపోలో అందించిన ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఉచిత మెగా వైద్య శిభిరం నిర్వహించిన అపోలో వైద్య బృందానికి ఎస్పి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి (అడ్మిన్) సిహెచ్ సౌజన్య, అడిషనల్ ఎస్పి ఏఆర్ శ్రీనివాసరావు, హాస్పిటల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరాం సతీష్, సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ చిర్రా భక్తవత్సల రెడ్డి, సిటివిఎస్ సర్జన్ డాక్టర్ విజ్ఞ చరణ్, కార్డియాలజిస్టులు డాక్టర్ షర్మిలి, డాక్టర్ నాగభూషణం, ఇతర వైద్య సిబ్బంది, టౌన్ డిఎస్‌పి శ్రీనివాస రెడ్డి, ఏఆర్‌డిఎస్‌పి వెంకటేశ్వర రావు, హోంగార్డ్స్ డిఎస్పి శంకరయ్య, పోలీసు యూనిట్ డాక్టర్ అఖిలేష్, ఆర్ఐలు రాజారావు, థామస్ రెడ్డి, ఎస్బిసిఐ వెంకటేశ్వర రావు, దర్గామిట్ట సిఐ రోశయ్య, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## నేడు పడుగుపాడు పంచాయతీ పరిధిలో 7 గంటల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**కోవూరు, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :** పడుగుపాడులో ఉన్న 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో రోడ్ల విస్తరణ కారణంగా విద్యుత్ లైన్లుమారుస్తున్న దృష్ట్యా సోమవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పడుగుపాడు పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ట్రాన్స్‌కో డీఈ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆదివారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సబ్‌స్టేషన్ పరిధిలోని చంద్రమౌళినగర్ ఫీడర్‌లో రోడ్ల విస్తరణ పనులు చేపడుతున్న కారణంగా ఆ ఫీడర్ పరిధిలోని కాటంరెడ్డి రామచంద్రరెడ్డి నగర్, చంద్రమౌళినగర్, శ్రీనివాసనగర్, ధాత్రి హోమ్స్, పెద్ద పడుగుపాడు, ఎన్టీఆర్ కాలనీ ప్రాంతంలో పై వేళల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని , వినియోగదారులు సహకరించాలన్నారు. అత్యవసర విభాగానికి సంబంధించిన వారు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## ఇకనైనా మీ తీరు మార్చుకోండి



**కోవూరు, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :** కోవూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లుగా వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్న వ్యక్తులకు ఆదివారం పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో ఎస్సై రంగనాథ్ గౌడ్ కౌన్సిలింగ్ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లుగా, అనుమానితులుగా వివిధ కేసుల్లో ఉన్న వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా అటువంటి వారు తమ తీరు మార్చుకుని సమాజంలో కలిసిపోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఇటువంటి వారు గొడవలు, దౌర్జన్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## ప్రభుత్వ సొమ్మేగా.. ఎక్కడుంటే ఏమీ ?



**కోవూరు,సెప్టెంబరు 29 ప్రభాతవార్త :** కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఇటీవల రోగులకు సంబంధించి కొత్త బెడ్లు రావడం జరిగింది. దీంతో అప్పటి వరకు వినియోగిస్తున్న ఈ బెడ్లును నిర్లక్ష్యంగా ఆస్పత్రి ప్రాంగణంలో పడవేశారు. కనీసం వీటిని వేరే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గానీ, బెడ్ల కొరత ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రంలోగానీ వినియోగించుకున్న అవకాశం ఉన్నా ఆదిశగా ఆస్పత్రి వర్గాలు చొరవ చూపుతున్న దాఖలాలు లేవు. ఫలితంగా గత రోజులుగా ఈ బెడ్లు ఆస్పత్రి ప్రాంగణంలో ఎండకు ఎండి, వానకు తడిచి పూర్తిగా ఉపయోగపడలేని స్థితిలో మారే అవకాశం ఉంది. ఇప్పటికైనా సంబంధిత వైద్య విధాన పరిషత్ అధికారులు స్పందించి ఈ బెడ్లను వినియోగంలోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పోలీస్ సిబ్బందిని అభినందించిన రూరల్ డీఎస్పీ



**కోవూరు, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :** మోటార్ సైకిళ్ల దొంగతనం కేసులో ముద్దాయిలను చాకచక్యంగా అరెస్టు చేసిన కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్, కోవూరు క్రైం పార్టీ, వీరితో పాటు సీసీఎస్ సిబ్బందిని నెల్లూరు రూరల్ డీఎస్పీ జి. శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తిని నిరంతరం కొనసాగించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా వారిని అభినందించి రివార్డుల కొరకు జిల్లా ఎస్పీకి సిఫార్సు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి ప్రత్యేక పారితోషకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ సుధాకర్‌రెడ్డి, ఎస్సై రంగనాథ్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## ఘటిక సిద్దేశ్వర ఆలయంలో పిఆర్‌డిఇఇ పూజలు



**సీతారామపురం సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** సీతారామపురం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఘటిక సిద్దేశ్వరం ఆలయంలో పంచాయితీరాజ్ డిఇఇ వేణుగోపాల్‌రెడ్డి ఘటిక సిద్దేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు ఆయనకు స్వాగతం పలికారు .ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయం వద్ద పూజలు అభిషేకం, నిర్వహించి శివుడ్ని దర్శించుకున్నారు. ఇష్టకామేశ్వరీ ఆలయ ంలో అమ్మవారి దగ్గర కుంకుమార్చన చేసి ఇష్టకామేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాశీనాయన ఆలయం వద్ద పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు అందుకున్నారు. ఈకార్యక్రమంలో పంచాయితీరాజ్ ఏఇ బాలినేని ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వరదబాధితులకు అపస్మ విరాళం



**వింజమూరు, సెప్టెంబర్29ప్రభాతవార్త:** విజయవాడలో ఇటీవల వచ్చిన వరద బీభత్సానికి గురైన బాధితులకు ఉదయగిరినియోజకవర్గ అపస్మ సభ్యులు 3,29, 500రూపాయలను జిల్లా అపస్మ అధ్యక్షుడు నేలనూతన శ్రీధర్‌కు నియోజకవర్గ అపస్మ అధ్యక్షుడు కొండూరు వెంకటరత్నం, జిల్లా జాయింట్ సెక్రటరీ పోలు అంకిరెడ్డి, కోశాధికారి శ్రీనివాసులు తదితరులు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గం నుండి ప్రవేటు పాఠశాలల యాజమాన్యం , ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు వరదబాధితులకు పెద్ద ఎత్తున నిధులను సమకూర్చి అందించడం అభినందనీయమన్నారు.

## వైసిపి నేతలపై ఫిర్యాదుచేసిన టిడిపి నేతలు



**బిట్రగుంట, సెప్టెంబర్29, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడపై శనివారం మండల వైసిపి కార్యాల యంలో వైసిపి నేతలు పరుష పదజాలతంఒ దూషించినందుకు వారిపై చర్యలు తీసుకోవాలని ఆదివారం బిట్రగు ంట పోలీస్ స్టేషన్‌లో టిడిపి నేతలు ఫిర్యాదుచేశారు. బిట్రగుంట పోలీష్ స్టేష న్‌లో ఎస్ఐ భోజ్యాను కలసి మండల టిడిపి కన్వీనర్ మాలెపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో టిడిపి నేతలుఫిర్యాద ుచేశారు. పరష పదజాలంలో సిఎం, డిప్యూటిసిఎం, కూటమి నేతలను దూషి ంచడం వారి స్థాయికి తగదని దూషించిన వారిపై ఆధారాలతోవారు ఫిర్యాదుచేశారు. మండల టిడిపి కన్వీనర్ మాలెపాటి నాగేశ్వరరావు వెంట మండల టిడిపి ప్రధానకార్యదర్శి ఎల్ సూదీర్‌బాబు, మాజీఎంపిటిసి చిలకపాటి వెంకటేశ్వర్లు, కోడూరు వెంకటేశ్వర్‌రెడ్డి, కాండ్ర రఘురామనాయుడు, కుంత తిరుమలేషు తదితరులు వున్నారు.

## అంకమ్మ తల్లికి సామూహిక పొంగళ్లు



**సైదాపురం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** మండల పరిధిలోని దేవరవేమూరు గ్రామంలో వెలసి ఉన్న గ్రామ కులదేవత శ్రీ అంకమ్మ తల్లికి గ్రామ పెద్దలు తోట వెంకటేశ్వర్లు, కలిచేటి రాధాకృష్ణారెడ్డి, కలిచేటి ప్రభాకర్‌రెడ్డి, పెన్నా మస్తాన్‌రెడ్డి, తోట విజయ్‌కుమార్, పర్వతాల వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో గ్రామస్తులు ఆదివారం సామూహిక పొంగళ్లు నిర్వహించి శ్రీఅంకమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఏడాది ఆనవాయితీగా అంకమ్మ తల్లికి గ్రామ పెద్దలు వారి బంధువర్గాలతో కలిసి పూజలు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా ఆదివారం గ్రామస్తులందరూ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, బంధువర్గాలు పాల్గొన్నారు.

## ఆరోగ్య భద్రతతో గుండె పదిలం



**వింజమూరు, సెప్టెంబర్29ప్రభాతవార్త:** గుండెను పదిలంగా చూసుకుంటే ఆరోగ్యం భద్రంగా ఉంటుందని విశ్రాంత డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ మాశిలామణి పేర్కొన్నారు. ఆదివారం ప్రపంచ గుండె వ్యాధుల నివారణా దినోత్సవం సందర్భంగా మాశిలామణి వైద్యశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డాక్టర్ సత్యరాజశేఖరన్, డాక్టర్ చరణ్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా డాక్టర్ మాశిలామణి మాట్లాడుతూ ప్రస్తుతం చిన్నారులకు సైతం గుండెసంబంధిత వ్యాధులు సంక్రమిస్తున్నాయని ఫాస్ట్‌ఫుడ్ కల్చర్‌కు అలవాటు పడి , శరీరవ్యాయామం లేకపోవడంతో గుండెకు సంబంధించిన వ్యాధులు సంక్రమిస్తున్నాయన్నారు. కరోనా విలయతాండవం అనంతరం గుండెవ్యాధుల సంఖ్య రోగులు పెరుగుతున్నారన్నారు. ప్రస్తుతం గుండెకు అవసరమైన వ్యాయామాన్ని అందిస్తూ బయట తినుబండారాలను తినకుండా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకుంటే గుండె జబ్బులకు దూరంగా ఉండవచ్చన్నారు. ప్రతిరోజు అరగంట సమయం వాకింగ్ చేయాలన్నారు. వాకింగ్ వలన గుండెకు భద్రత కలుగుతుందన్నారు. గుండెసంబంధిత వ్యాధిలక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలన్నారు. గుండెజబ్బులు, స్ట్రోక్ రాకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని, మంచి ఆహారఅలవాట్లను అలవరచుకోవాలన్నారు. ప్రతిరోజూ ఏడెనిమిది గంటలు నిద్ర ఉండాలన్నారు. ప్రతి రోజు ఉదయం అల్పాహారం తీసుకోవాలన్నారు. సాయంత్రం 8గంటల లోపే ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ మాంసాహారాన్ని తగ్గిస్తూ శాఖాహారానికి ప్రాధాన్య తనివ్వాలన్నారు. మద్యంకు , ధూమపానానికి, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. వత్తిడిలేని జీవితాన్ని గడపాలన్నారు. ఈకార్యక్రమంలో నిర్మల, డాక్టర్ ప్రశాంత్, ప్రీతిక, సిబ్బంది పాల్గొన్నారు.

## పొట్లూరు కార్యదర్శి ప్రసాద్ గుండెపోటుతో మృతి



**గుడ్లూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** గుడ్లూరు మండలం పొట్లూరు సచివాలయం పంచాయతీ కార్యదర్శి పాలకుర్తి ప్రసాద్(42) గుండెపోటుతో మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. మహదేవపురానికి చెందిన ప్రసాద్ గుడ్లూరు మండలం పొట్లూరు సచివాలయం కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆదివారం సెలవు కావడంతో శనివారం సాయంత్రం స్వగ్రామానికి వెళ్లారు. ఆదివారం ఉదయం గుండెపోటు రావడంతో బంధువులు ఆసుపత్రికి తరలించే లోగా మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు సహచర ఉద్యోగులు తెలిపారు.

## కోనలో అక్టోబర్ 3 నుండి 12 వరకు ఆధిలక్ష్మీ అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు





**పెంచలకోన(రాపూరు), సెప్టంబరు29ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో స్వయంభువుగా వెలసి భక్తుల ఇలవేల్పుగా వెలుగొందుచున్నశ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి పట్ట మహిషి శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారికి అక్టోబర్ 3వ తేది నుండి అక్టోబర్12వ తేది వరకు దశరా శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ డిప్యూటీ కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసులరెడ్డి తెలిపారు. నవరాత్రి ఉత్సవాలలో బాగంగా అక్టోబర్ 3వ తేది గురువారం పాఢ్యమి నాడు అమ్మవారికిసౌభాగ్య లక్ష్మీ దేవి అలంకారం, 4వ తేది శుక్రవారం విదియ నాడు ఆధిలక్ష్మీ దేవి అలంకారం, 5వ తేది శనివారంతదియ నాడు ధాన్యలక్ష్మీ దేవి అలంకారం, 6వ తేది ఆదివారం చవితి నాడు ధైర్యలక్ష్మీ దేవి అలంకారం, 7వ తేదిసోమవారం పంచమి నాడు గజలక్ష్మీ దేవి అలంకారం, 8వ తేది మంగళవారం షష్టి నాడు సంతాన లక్ష్మీ దేవిఅలంకారం, 9వ తేది బుధవారం సప్తమి నాడు విద్యాలక్ష్మీ దేవి అలంకారం,10వ తేది గురువారం అష్టమి నాడు విజయలక్ష్మీ దేవి అలంకారం, 11వ తేది శుక్రవారం నవమి నాడు ధనలక్ష్మీ దేవి అలంకారం, 12వ తేది శనివారంవిజయ దశమి సందర్బంగా ఉదయం 4 గంటలకు ఆదిలక్ష్మీ అమ్మవారి మూలమూర్తికి అభిషేకం, ప్రత్యేక పూలాంగిసేవ, సాయంత్రం గోనుపల్లి గ్రామంలో అశ్వవాహన సేవ, పారువేట ఉత్సవం, సాయంత్రం శ్రీవార్లకు పూలాంగి సేవనిర్వహించడం జరుగుతుందన్నారు. 2వ తేది ఉదయం కళశ స్ధాపనతో ప్రారంబమయ్యే ఈ దశరా నవరాత్రి ఉత్సవాలలోబాగంగా ప్రతి నిత్యం ఉదయం అమ్మవారి మూలమూర్తికి వస్త్ర సమర్పణ, పుష్పాలంకరణ, అమ్మవారికి పాలు, పెరుగు, నెయ్యి, పంచదార, తేనెలతో పంచామృ తాభిషేకం(స్నపన తిరుమంజనం), అభిషేకం, సాయంత్రం మూలమూరిఅమ్మవారికి పూలాంగి సేవ, సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అక్టోబర్ 4వ తేది నుండి అక్టోబర్ 11వ తేది వరకు ప్రతి రోజు అమ్మవారి ఉత్సవ మూర్తికి నిర్వహించే అభిషేకములోపాల్గొనదలచిన భక్తులు రూ.750 చెల్లించాలని అలా చెల్లించిన వారికి శ్రీ వార్ల శేష వస్త్రము, లడ్డు ప్రసాదములుఇవ్వనున్నట్లు తెలిపారు. రాష్ట దేవాదాయ, ధర్మదాయా శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, వెంకటగిరిఎమ్మెల్యే కురుగోండ్ల రామ కృష్ణల సహకారంతో ఈ దశరా ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తామని ఆలయప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామిల ఆధ్వర్యంలో అమ్మవారి పూజా, అభిషేకాలు, అలంకారాలు నిర్వ హించనున్నట్లు ఆలయ డిప్యూటీ కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి తెలిపారు. పెద్ద ఎత్తునభక్తులు అమ్మ వారికి నిర్వహించే దశరా శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోని తీర్ధ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## కుల నిర్మూలనపై గిలకపాడులో సిపిఐ న్యూ డెమాక్రసీ అవగాహన



**గిలకపాడు(రాపూరు), సెప్టంబరు29ప్రభాతవార్త :** మండలంలోని గిలకపాడు గ్రామ ఎస్‌టీ కాలనీలో ఆదివారం నెల్లూరు జిల్లా సిపిఐ(ఎం.ఎల్) న్యూ డెమాక్రసీఆధ్వర్యంలో కుల నిర్మూలనపై అవగాహనా సదస్సును నెల్లూరు జిల్లా కార్యదర్శి డి.పి పోలయ్య నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశంలో లేని విధంగా ఈ దేశంలో అవమానీయ దుర్మార్గ కులవ్యవస్ధ ఏర్పడి మూడు వేల సంవత్సరాలుగా కొనసాగుతుందన్నారు. ప్రజలు వర్గం, జాతి, మతంతో పాటు, సాంఘీకకులాల ప్రతిపాదికపై విభజింపబడ్డారన్నారు. హిందూ మతం కుల వ్యవస్థకు ప్రతి పాదిక ఐతే తరువాత క్రమం లోక్రైస్తవ, మహ్మదీయ, సిక్కు మతాలు ఏర్పాడ్డయన్నారు. నేడు మూడు వేల కులాలు లక్షకు పైగా విభజి ంపబడి వున్నాయని తెలిపారు. ఈ వర్ణ వ్యవస్ధలకు వ్యతిరేకంగా ఎందరో మహానీయులు కృషి చేశారన్నారు. నేడు ప్రభుత్వాలు దళితులకు, ఆదివాసీలకు పీడిత ప్రజానికానికి యిచ్చే సంక్షేమ పథకాలు తీసుకొచ్చ సంస్కరణలు కేవలం వారినినిత్యం ప్రభుత్వాలపై ఆధారపడే వాళ్ళుగా తయారు చేయడం తప్ప మరోకటి కాదన్నారు. ఆయా వర్గాల విముక్తిమాత్రం భూమి సమస్యతోనే ముడిపడి వుందన్నారు. గతంలో ప్రభుత్వం వేసిన కోనేరు రంగారావు కమీషన్‌ప్రతి పేద కుటుంబానికి రెండు ఎకరాల భూమి పంపిణీ చేయడానికి సిద్ధంగా వుందన్నారు. కాని భూ పంపిణీజరగలేదన్నారు. భూ పోరాటాలకు దళిత ఆదివాసీ, పీడిత ప్రజానికం సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఆ బాటలో దళితులు, ఆదివాసీలు, పిడిత ప్రజలు పయనించాలని కోరారు. కుల వ్యవస్ధకు మూలమైన అర్ధ వలస అర్ధ భూస్వామయ్య వ్యవస్ద నూతన ప్రజా స్వామిక విప్లవం ద్వారా కూల్చివేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం కార్యదర్శి ఎం.అంకయ్య, కె.రమణ రాజు, ఎం. క్రిష్ణయ్య, ఎం.రత్నమ్మ, సులోచనమ్మలు వున్నారు.

## గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు



**విడవలూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** మండలం అలాగనిపాడు బంగారమ్మ తల్లికి విడవలూరు గ్రామ దేవత శ్రీ అంకమ్మ తల్లికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవార్లకు అభిషేకం, కుంకుమార్చన పూజలు చేశారు. అదే విధంగా సాయంత్రం అంగరంగ వైభవంగా వివిధ రకాల పూలతో అలంకరించారు. మహిళలు ఉదయం పెద్ద ఎత్తున పాల్గొని పొంగళ్ళు పొంగించి అమ్మవారికి నైవేధ్యంగా సమర్పించారు. దీంతో భక్తులకు అమ్మవార్లు కాళికా పరాశక్తి పూరంలో దర్శనమిచ్చారు. భక్త భజన మండలి వారిచే భక్తి గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా గ్రామస్తులు వ్యవహరించారు.

## శరన్నవరాత్రుల భూమి పూజ



**విడవలూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త ;** మండల కేంద్రం మహాలక్ష్మి సెంటర్ వద్ద దసరా శరన్న నవరాత్రుల పురస్కరించుకొని భూమి పూజ చేశారు. విజయదశమి సందర్భంగా ఆదివారం దుర్గామాతను ఏర్పాటు చేసి దసరా శరన్నవరాత్రులు పూర్తయ్యే వరకు వివిధ రకాల పూజలు, కార్యక్రమాలు జరుగుతాయని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు వారి మొక్కులు తీర్చుకొనుటకు అమ్మవారి కృప కటాక్షం పొందాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో చెముకుల కృష్ణ చైతన్య, శ్రీనివాసులు, వేణు, బెజవాడ గోవర్ధన్ రెడ్డి, వరద రెడ్డి, మడపర్తి రవీంద్ర, రాము, వాసు, రాము, మాజీ సర్పంచ్ డక్క భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం జెండా ఆవిష్కరణ - పాపయ్య



**విడవలూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** సిపిఎం పార్టీ మండల నాలుగవ మహాసభ కార్యక్రమాన్ని పార్టీ సీనియర్ నాయకులు మైపాడు పాపయ్య జెండా ఆవిష్కరించి సమావేశం ప్రారంభించారు. కామ్రేడ్ పుచ్చలపల్లి, జక్కా వెంకయ్య, సీతారం ఏచూరి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ అంతర్జాతీయ జాతీయ రాజకీయాలు పార్టీ వైఖరి గురించి వివరిస్తూ కామ్రేడ్ గురించి గుర్తు చేశారు. అనంతరం జిల్లా కార్యవర్గ సభ్యులు జొన్నలగడ్డ వెంకమ్మ రాజు మాట్లాడుతూ మండలంలో వ్యవసాయం చేసే రైతుల కోసం వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతుల సంఘం, రైతు సంఘం ఉద్యమాలు చేయాలని తద్వారా మండలంలోని రైతులకు వ్యవసాయ కార్మికులకు మేలు జరిగే విధంగా నూతన కమిటీ పని చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు. నూతన మండల కార్యదర్శిగా తలారి సురేష్‌ను ఏకగ్రీవంగా జిల్లా కమిటీ సమావేశంలో ఎన్నుకోవడం జరిగిందని తెలియజేశారు. 2021 నుండి 24 వరకు ఈ మూడు సంవత్సరాలలో జరిగినటువంటి కార్యక్రమాల మీద మండల నిర్మాణ మీద నివేదిక మండల మాజీ కార్యదర్శి తుళ్లూరు గోపాల్ ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం కార్యదర్శిగా సురేష్



**విడవలూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** విడవలూరు మండలం సిపిఎం మండల కార్యదర్శిగా తలారి సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మండలంలో రైతులు, కవులు రైతులు సమస్యలను తెలుసుకొని పరిష్కరించడం జరుగుతుందని తెలియజేశారు. తమకు అప్పగించిన బాధ్యతను తలంపులు లేకుండా పార్టీ కోసం పని చేస్తానని తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి ఉత్సవ కమిటీలో బిజేపి నేతలకు చోటు



**నెల్లూరు, సెప్టెంబరు29 ప్రభాతవార్త-విద్య :** నెల్లూరు ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాల నిర్వహణ కమిటీలో ఇద్దరు బిజేపి నేతలకు చోటు దక్కింది. ఆ పార్టీకి చెందిన ఏ.వెంకటరమణయ్య, మిడతల మహాలక్ష్మికి అవకాశం దక్కటంతో పలువురు వారికి అభినందనలు తెలపడంతో పాటూ సత్కరించారు. అలాగే ఈ అవకాశాన్ని బిజేపికీ అందించిన రూరల్ ఎమ్మేల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఆయన తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని , ఉత్స వాలు అంగరంగ వైభవంగా జరుపుకునేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

## స్థాయిని మించి ఆరోపణలు చేస్తే తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుంది



**బిట్రగుంట, సెప్టంబర్29, ప్రభాతవార్త:** మండలంలోని వైసిపి నేతలు స్థాయిని మించి ముఖ్యమంత్రిని, ఉప ముఖ్యమంత్రిని, కూటమి నేతలపూ పరుషపదజాలాలతో ఆరోపణలుచేస్తే తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని మండల టిడిపి నేతలు ఘాటుగ హెచ్చరించారు. మండల టిడిపికార్యాలయంలో ఆదివారం మండల టిడిపి కన్వీనర్ మాలెపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో కూటమి నేతలు మాట్లాడారు. బోగోలులోని విజయగణపతి దేవస్థానంలో శనివారం తిరుమల లడ్డు వివాదంపై కూటమి నేతలపై విజయగణపతి దేవస్థానంలో ప్రత్యేకపూజలనంతరం విలేఖర్ల సమావేశంలో ఇస్టాను సారంగ మాట్లాడడాన్ని వారు తప్పుబట్టారు. తిరుమల ప్రసాదంలో నెయ్యిలో కల్తీ జరిగిందని లేబరేటరిలో వచ్చిన రిజల్ట్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నివేదిక బయటపెట్టారని దానినిజీర్ణించుకోలేని వైసిపి నేతలు తమ స్థాయేంటోతెలియకుండ ఇస్టానుసారంగ మాట్లాడడంపట్ల వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కూటమి నేతృత్వంలో వందరోజుల పాలనలో ఎన్నో ప్రజలకు ఆమోద యోగ్యమైన నిర్ణయాలు తీసుకుంటుపోతుంటే వాటిని జీర్ణించుకోలేక వైసిపి నేతలు ఎదురు దాడులకు దిగడం హేయమైనచర్యని వారు పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాల వైసిపి ప్రభుత్వంలో విచ్చలవిడిగ అవినీతికి పాల్పడి కమీషన్లకోసం కక్కుర్తిపడి దేవుడి ప్రసాదాన్నికూడా కల్తీ చేశారంటే చట్టాలతోపాటు దేవుడి నుంచికూడ శిక్ష తప్పించుకోలేరని అన్నారు. ఇకనైన అవాకులు చవాకులు పేలకుండ ప్రజాస్వామ్యంలో హూందాగ మాట్లాడి వ్యవహరించాలని సూసించారు. సమావేశంలో టిడిపి మండలం ప్రధానకార్యదర్శి ఎల్ సురేష్‌బాబు, మాజీ ఎంపిటిసి చిలకపాటి వెంకటేశ్వర్లు, పైడి హర్ష, ఇందుపూరు రామ్‌మోహన్‌రెడ్డి, గరిపినేని నాగరాజు, సమాది శ్రీనివాసులు ,మండల బిజెపి అధ్యక్షుడు నూకసాని శ్రీనివాసయాదవ్, జనసేన నేతలు పాల్గొన్నారు.

## ఉలవపాడు గ్రంధాలయంలో చదవడం మాకిష్టం



**ఉలవపాడు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** ఉలవపాడులోని గ్రంధాలయ శాఖ నందు ఆదివారం గ్రంధపాలకుడు దాసరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. చదువుకోవడం వలన కలిగే లాభాలను ఉపయోగాలను ఆయన విద్యార్థినీ, విద్యార్థులకు వివరించారు. చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు గ్రంధాలయాలను సద్వినియోగం చేసుకోవాలని దాసరి కోటేశ్వరరావు సూచించారు.

## డాక్టర్ బిందు మీనన్‌కు ఘన సన్మానం



**విడవలూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త** మండలంలోని వావిళ్ళ గ్రామానికి విచ్చేసిన డాక్టర్ బిందు మీనన్‌కు ఆదివారం టిడిపి నేతలు ఏటూరు శ్రీహరి రెడ్డి, మొర్ల శివప్రసాద్ గౌడ్ ఘనంగా శాలువాలతో సన్మానించి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. జిల్లాలో గొప్ప పేరు పొందిన డాక్టర్ వావిళ్ళ గ్రామానికి రావడం మండల ప్రజలకు ఆమె ఫౌండేషన్ ద్వారా ఉచిత వైద్య సేవలు అందించడం సంతోషకరమైన విషయమని పార్టీ నేతలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో అందరూ సమానమే : శేషం




**మర్రిపాడు, సెప్టెంబర్29ప్రభాతవార్త :** మర్రిపాడు మండలంలోని పొంగూరు లో శనివారం పౌరహక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు శేషం సుదర్శన్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అందరూ ఒకటేనని కులమత, వర్గ విభేదాలు లేకుండా అందరూ కలసిమెలసి ఉండాలని రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పించిందన్నారు. వాటి పట్ల ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామాల్లో ప్రజలందరూ కలసిమెలసి ఉండాలని వివక్షకు దూరంగా ఉండాలన్నారు. మహిళలను గౌరవించాలని లేనిచో చట్టపరమైన చర్యలు తప్పవని ప్రతి ఒక్కరూ తమ పిల్లలను బాగా చదివించాలన్నారు. చదువు ఒక్కటే మన స్థితిగతులను మారుస్తుందని జీవన విధానం మెరుగుపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ స్వప్న, ఎంపిడిఒ నాగమణి, సిఐ గంగాధర్, ఎస్ఐ శ్రీనివాసరావ్, సచివాలయ స్బింది, మహిళా నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మూడు ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం



**గుడ్లూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త** ఇసుకను అక్రమంగా తరలిస్తున్న 9 ట్రాక్టర్లను మండలంలోని పొట్లూరు రాజుపాలెం వద్ద స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వి.వెంకటరావు తెలిపారు. వివరాల ప్రకారం మన్నేరు నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా కావలికి తరలిస్తున్నారని సమాచారం అందుకున్న ఎస్సై తన సిబ్బందితో కలిసి గుడ్లూరు తెట్టు ప్రధాన రహదారిలోని పొట్లూరు వద్ద నిఘా వేసి ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని వాటి డ్రైవర్లను అదుపులోకి తీసుకొని పోలీసు స్టేషన్‌కు తరలించారు. వాటిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ట్రాన్స్‌కో డీఈని అభినందించిన టీడీపీ నేతలు



**ఇనమడుగు(కోవూరు,) సెప్టెంబరు 29 ప్రభాతవార్త :** కోవూరు ట్రాన్స్‌కో డిప్యూటీ ఇంజనీర్‌గా బాధ్యతలు స్వీకరించిన కె. మధుసూదన్‌రెడ్డిని ఇనమడుగు గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకులు, ఆత్మ మాజీ చైర్మన్ కె. సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు కె. సునీల్‌రెడ్డిలు శాలువా కప్పి, బొకేతో సన్మానించారు.

## బాలబాలికలకు సెల్ఫ్ డిఫెన్స్ అవసరం
### అడిషనల్ ఎస్పి సౌజన్య



**నెల్లూరు క్రైం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త** బాల బాలికలకు సెల్ఫ్ డిఫెన్స్ అవసరమని జిల్లా అడిషనల్ ఎస్పి సిహెచ్ సౌజన్య తెలిపారు. న్యూ మాంక్స్ కుంగ్‌ఫు ఆర్గనైజేషన్ సర్వ సభ్య సమావేశం ఆదివారం స్థానిక దర్గామిట్టలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అడిషనల్ ఎస్పి సౌజన్య మాట్లాడుతూ బాలబాలికలకు సెల్ఫ్ డిఫెన్స్ అవసరమని దాని దృష్టిలో పెట్టుకొని పోలీసు డిపార్ట్మెంట్ ద్వారా ప్రజలలో అవగాహన కల్పించి తద్వారా బాలికలకు ఈ శిక్షణ కల్పిస్తామని తెలిపారు. ఆర్గనైజేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె. రాజ, శిఖామణి మాట్లాడుతూ త్వరలో కుంగ్‌ఫూ యూనివర్శిటీ ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ రవికుమార్, ఫణి, దామోదరం, రాఘవ, దినేష్, స్వామి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో 13 సంవత్సరాల బాలుడు కాలు తెగి పక్కన పడింది



**గుడ్లూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త** గుడ్లూరు మండలం అడవిరాజుపాలెం ఎస్సీ కాలనీకి చెందిన గౌడ్ పేరు అశోక్ చక్రవర్తి(13) అనే బాలుడు బంధువులు స్నేహితుల తోటి రామాయపట్నం పోయి విహారయాత్ర ముగించుకుని తిరిగి గుడ్లూరు నుంచి రాజుపాలెం వెళ్తుండగా మార్గమధ్యంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొనడంతో ట్రాక్టర్ వెనుక వైపు ఉండే నాగేలు తగిలి కాలు తెగి కిందిపడిపోయింది. దీంతో క్షతగాత్రున్ని 108 అంబులెన్స్ ద్వారా కావలికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం నెల్లూరు వైద్యులు సలహా మేరకు చెన్నై తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఆదివారం సాయంత్రం జరిగిన ఈ ప్రమాదంపై విచారణ జరుగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## నేటి నుంచి క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ సేవలు




**కోవూరు, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :** కోవూరులోని తాలూకా కార్యాలయ ప్రాంగణంలో వీపీఆర్ ఫౌండేషన్ సహకా రంతో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాం తిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ సేవలు సోమ వారం నుంచి శుక్రవారం వరకు 30 సంవత్సరాలు దాటిన మహిళలకు ఉచిత ంగా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీహరి తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో వేలాది రూపాయలు ఖర్చు పెడితేనే ఈ స్క్రీనింగ్ టెస్ట్‌లు జరుగుతాయని, ఇటువంటి మంచి అవకాశాన్ని కోవూరు ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఆర్‌డిఒ మధులత సేవలు మరుపురానివి



**ఆత్మకూరు, సెప్టెంబర్29ప్రభాతవార్త :** ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారిణి కురుబ మధులత విధినిర్వహణలో చేసిన సేవలు మరుపురానివని పలువురు వక్తలు కొనియాడారు. ఆత్మకూరు ఆర్‌డిఒ కురుబ మధులత ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా నర్సారావుపేట ఆర్‌డిఒగా బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో ఆర్‌డిఒ కార్యాలయంలో ఆదివారం ఆమెకు వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ రెండు సంవత్సరాల 5నెలల కాల వ్యవధిలో ఆర్‌డిఒ ఆత్మకూరు సబ్‌డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తనవంతు పాత్ర చక్కగా పోషించారన్నారు. కార్యాలయానికి వచ్చే బాధితుల పట్ల అంకితభావంతో మెలుగుతూ వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపారన్నారు. ఈసందర్భంగా ఆమెను పలువురు ప్రముఖులు, ఆర్‌డిఒ కార్యాలయ సిబ్బంది తదితరులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు జలవనరుల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్.వెంకటేశ్వర్లు, , సబ్‌డివిజన్ పరిధిలోని తహసిల్దార్‌లు, ఆర్‌డిఒ కార్యాలయ సిబ్బంది , పట్టణానినిక పలువు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## అబ్దుల్ అజీజ్‌ను కలిసి అభినందనలు తెలిపిన పనబాక భూలక్ష్మీ



**నెల్లూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త-వైద్యం** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌ని నెల్లూరు హరనాథపురంలోని వారి నివాసంలో కలిసి అభినందనలు తెలియజేసిన నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మీ అజీజ్‌కి శాలువా కప్పి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంకా మరెన్నో పదవులను అధిరోహించాలని ఆమె ఆకాంక్షించారు.

## రైలు కిందపడి మహిళ మృతి

**నెల్లూరు క్రైం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త** ప్రమాదవశాత్తు రైలు కింద పడి సుమారు 55 ఏళ్ల వయసు కలిగిన మహిళ మృతి చెందిన సంఘటన ఆదివారం ప్రధాన రైల్వే స్టేషన్ సమీపంలో చోటు చేసుకుంది. మరణించిన మహిళ టీషర్టు, కలరు జీన్స్ ప్యాంటు ధరించి ఉన్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి రైల్వే ఎస్ఐ మాలకొండయ్య కేసు దర్యాప్తు చేపట్టారు.

## షాహుల్ తనయుడు వివాహ మహోత్సవంలో
### మాజీ ఎమ్మెల్యేలు ప్రసన్నకుమార్‌రెడ్డి,విష్ణువర్ధన్‌రెడ్డి



**బుచ్చి సెప్టెంబర్ 29 ప్రభాతవార్త** మైనార్టీనాయకులు, బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ మాజీ వైస్ చైర్మన్ షేక్.షాహుల్ తనయుడు వివాహ మహోత్సవం కెఎల్‌ఆర్ కళ్యాణ మండపంలో జరగగా అతిరధమహారదులు హాజరు అయ్యారు. కోవూరు మాజీ శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, వ్యవసాయమండలి మాజీ చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌రెడ్డి కౌన్సిలర్లు కోటంరెడ్డి లలితారెడ్డి, షేక్ షకిలా బేగం, మొర్ల జయంతి, బిట్రగుంట ప్రమీలమ్మ,యరటపల్లి శివకుమార్‌రెడ్డి,కంతా అనంతమ్మ, యానాదిరెడ్డి,భరత్‌కుమార్ టంగుటూరు మల్లికార్జునరెడ్డి, చెర్లో సతీష్‌రెడ్డి, రేబాల నాయకులు నిరంజన్‌రెడ్డి చింతం చలపతి ,బాబు,తదితరులు పాల్గోని వరుడ్ని ఆశీర్వదించారు.

**టిడిపినాయకులు** టిడిపి నాయకులు బత్తల హరికృష్ణా ,జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు,దొడ్ల కోదండరామిరెడ్డి, వవ్వేరు బ్యాంకు మాజీ చైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డి, వింజం రామనాయుడు కౌన్సిలర్లు అందె ప్రత్యూషా, కౌన్సిలర్లు రాచూరు సత్యనారాయణ, హరికిషోర్‌రెడ్డి, పఠాన్ మహబూభాషా,రహమత్,పలువురు టిడిపినాయకులు, బిజెపినాయకులు కాసా శ్రీనివాసులు,రామిశెట్టి కళ్యాణ్,జి.రఘురామయ్య,పెంచలప్రసాద్ పలువురు నాయకులు పాల్గోన్నారు.

## 2026 జమిలి ఎన్నికలు తధ్యమా! : మరో రెండు సంవత్సరాలలో ఎన్నికలా



**బుచ్చి సెప్టెంబర్ 29 ప్రభాతవార్త** ఒకే దేశం,ఒకే ఎన్నిక జమిలి ఎన్నికలు మరో రెండు సంవత్సరాలలో జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని దీనిపైన సర్వత్రా చర్చి జరుగుతోంది.1951 లో జరిగిన మొదటి సార్వత్రిక ఎన్నికల నుండి నాలుగో విడత 1967 వరకు జరిగిన సార్వత్రిక ఎన్నికలు వరకు జమిలి ఎన్నికలే జరిగాయి.1972 లో జగాల్సిన ఎన్నికలు 1971లో జరగడంలో జమిలీ ఎన్నికలకు బ్రేక్ పడింది. అయితే ఎన్‌డిఎ ప్రభుత్వం జమిలి ఎన్నికలు నిర్వహించాలని గట్టి ప్రయత్నమే చేస్తుంది.ఎన్‌డిఎ ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి రామ్‌నాద్‌కోవిద్ నేతృత్వంలో కమీటిని కూడా వేయడం జరిగింది. కేంద్ర క్యాబ్‌నేట్ ఆమోదం కూడా జరిగిపోయింది. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ఈ బిల్లు ప్రవేశపెట్టనున్నారు. జమిలి ఎన్నికల తరువాత వంద రోజులలోనే సర్పంచ్ స్దానిక ఎన్నికలు జరుగుతాయి. జమిలి ఎన్నికల ప్రధాన లక్ష్యం అన్ని ఎన్నికలు ఒకే సారి జరపడం,స్దానిక సంస్దలు ఎన్నికలు కూడా నిర్వహిస్తారు. అన్ని ప్రభుత్వాల ఎన్నికలు ఒకసారే!ఈవిషయంపై ప్రజలు సర్వత్ర చర్చించుకుంటున్నారు.రెండు సంవత్సరాలలో ఎన్నికలు వస్తాయని కొంతమంది ఆసక్తికరంగా చర్చించుకుంటున్నారు.

## మూర్ఛ వ్యాధికి మందులు వాడాలి డాక్టర్ బిందు మీనన్



**విడవలూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** మూర్ఛ వ్యాధికి, నరాల బలహీనతకు బాధపడే ప్రజలు తప్పనిసరిగా క్రమం తప్పకుండా మందులు వాడాలి. అప్పుడే వ్యాధిని అరికట్ట డం జరుగుతుందని న్యూరాలజి డాక్టర్ బిందు మీనన్ వెల్లడించారు. మండలం వావిళ్ళ జడ్పి హైస్కూల్ పరిధిలో డాక్టర్ బిందు మీనన్ ఫౌండేషన్ న్యూరాలజీ ఉచిత శిభిరం సర్పంచ్ ఏటూరు రాజేశ్వరమ్మ ఆధ్వర్యంలో నిర్వహి ంచడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బిందు మీనన్ మాట్లాడుతూ వావిళ్ళ గ్రామంలో బిపి, షుగర్, పక్షవాతం, మూర్ఛ వ్యాధి, తలనొప్పి, పార్కిన్సన్ ఢిస్ఇస్ మెడ నొప్పుల వ్యాధులను గుర్తించడం జరిగింది. వ్యాధులతో బాధపడుతున్న ప్రతి ఒక్కరూ వ్యాధిని భారిన పడ్డాము మందులు ఎందుకు వాడాలి కొంత మంది రోగులు నిర్లక్ష్యం చేస్తున్నారు. కచ్చితంగా వ్యాధి నిర్ధారణ అయినప్పుడు వాటికి సంబంధించి మందులు వాడితే వ్యాధి నియంత్రణ అదుపులోకి వస్తుందని తెలియజేశారు. ఈ వైద్య శిభిరంలో సుమారు 200 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం రోగులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు, మాజీ ఎంపిటిసి ఏటూరి శ్రీహరి రెడ్డి, మెర్ల శివప్రసాద్ గౌడ్, కమతం శ్రీనాథ్, కోలగట్ల సుమన్, పులంద్ర సతీష్, బిందు మీన్ ఫౌండేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పభుత్వ సొమ్మేగా.. ఎక్కడుంటే ఏమీ ?



**కోవూరు, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :** కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఇటీవల రోగులకు సంబంధించి కొత్త బెడ్లు రావడం జరిగింది. దీంతో అప్పటి వరకు వినియోగిస్తున్న ఈ బెడ్లను నిర్లక్ష్యంగా ఆస్పత్రి ప్రాంగణంలో పడవేశారు. కనీసం వీటిని వేరే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గానీ, బెడ్ల కొరత ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రంలోగానీ వినియోగించుకున్న అవకాశం ఉన్నా ఆదిశగా ఆస్పత్రి వర్గాలు చొరవ చూపుతున్న దాఖలాలు లేవు. ఫలితంగా గత రోజులుగా ఈ బెడ్లు ఆస్పత్రి ప్రాంగణంలో ఎండకు ఎండి, వానకు తడిచి పూర్తిగా ఉపయోగపడలేని స్థితిలో మారే అవకాశం ఉంది. ఇప్పటికైనా సంబంధిత వైద్య విధాన పరిషత్ అధికారులు స్పందించి ఈ బెడ్లను వినియోగంలోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## మత్తు వ్యసనాలకు బలి కావొద్దు



**నెల్లూరు క్రైం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త** గంజాయి తదితర మత్తు పానీయాలకు బానిసలు కావడం వలన కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయని, వాటికి దూరంగా ఉండాలని నవాబుపేట సిఐ అన్వర్ భాష సూచించారు. ఆదివారం నవాబుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని జనార్ధన రెడ్డి కాలనీలో మత్తుపానియాలు, గంజా తీసుకోవడం వల్ల జరిగే అనర్ధాలు, సైబర్ నేరాలపై స్థానికులు ఆయన అవగాహన కల్పించారు. తరచూ జరిగే నేరాల్లో ఎక్కువ శాతం మత్తు పదార్ధాలకు బానిసలు కావడం మూలానే జరుగుతున్నాయని తెలిపారు. ఇదే క్రమంలో దొంగతనాలను నివారించడంలో పోలీసులకు సహకరించాలని, దూరప్రాంతాలకు వెళ్లే సమయంలో లాకింగ్ హౌసింగ్ మానిటరింగ్ సిస్టంను ఉపయోగించుకొని ఇంటికి రక్షణ కల్పించుకోవాలని సూచించారు. చట్టాలు మరింత కఠినంగా మారాయని మహిళలపై జరిగే హింసాత్మక ఘటనలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వైసిపీ పాలనలో గోవు ఘోష విను గోవిందా కార్యక్రమం



**నెల్లూరు,సెప్టెంబరు29 ప్రభాతవార్త-విద్య** బారతీయ జనతా పార్టీ కిసాన్‌మోర్చ రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి పిలుపుమేరకు నగరంలోని స్థానిక మూలాపేటలోని వేణుగోపాలస్వామి దేవస్థానంలో గోవుఘోష విను గోవిందా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులోభాగంగా ఆలయంలోని ఆవులకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. హిందూ సనాతన ధర్మంలో గోవుకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, తిరుమల తిరుపతి దేవస్థానంలో ఆవునెయి య్యతో స్వామి వారికి నిత్య ప్రసాదాలు చేయటం అనవాయితీగా వస్తుందన్నారు. వైకాపా పాలనలో తిరుమల ప్రసాదాలతోపాటూ దేవునిపై ఉన్న నమ్మకాన్ని, ప్రజల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీయటం జరిగిందన్నారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తించిన వైకాపా నాయకులకు తగిన బుద్ధి చేపే ్పందుకుతాము సిద్దంగా ఉన్నామని వారు హెచ్చరించారు. ప్రపంచలంలో తల్లిపాల తరువాత అంత శ్రేష్టమైనవి ఆవు పాలేనని, దీనిని కల్తీ చేసిన మాజీ ముఖ్యమంత్రికి వచ్చే ఎన్నికల్లో ప్రస్తుతం వచ్చిన 11 సీట్లు కూడా దక్కవని హితవు పలికారు. దేవస్థానంలో ఇతర మతస్థులను ఉద్యోగులకుగా ఉంచరాదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోనాయకులు సురేష్‌రెడ్డి, సురేంద్రరెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డి, పి.సురేంద్రరెడ్డి, వి.హర్షవర్దన్,శ్రీనివాస్, అమర్నాద్‌రెడ్డి, మురగ నరేస్, ప్రసన్నమమ్మ తదితరులు పాల్గొన్నారు.

వార్త



రిపోర్టర్స్ కావలెను

తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని తోటపల్లి గూడూరు, కందుకూరు రూరల్, లింగసముద్రం, కొండాపురం, దుత్తలూరు, నెల్లూరు సిటీ నందు దర్గామిట్ట, కల్చరల్, నెల్లూరు బార్కస్‌లలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

వార్త కార్యాలయం, ఎ.కె.నగర్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, నెల్లూరు.
సెల్ నెం: 7675867756